www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 28 మార్చి 2024
5
వైఎస్ఆర్



పీడీ అవకతవకలపై విచారణ చేపట్టాలి

కడప అర్బన్ : ఐసిడిఎస్ పీడీ అవకతవకలపై విచారణ చేపట్టాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ కోసం ఒకసారి రూ.3050, మరోసారి రూ.3 వేలు ప్రభుత్వం వేసిందని తెలిపారు. జిల్లాలో పీడీ సిడిపిఒలు సూపర్‌వైజర్ ద్వారా రూ.3వేలు అంగన్వాడీ టీచర్ల ద్వారా వెనక్కు తీసుకున్నారని పేర్కొన్నారు. ఎందుకు అని అడిగితే తాము ఇచ్చిన వస్తువులు తీసుకోవాలని బలవంతం చేస్తున్నారని తెలిపారు. అడిగితే బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే బలవంతంగా రూ.30 లక్షల వసూలు చేశారని తెలిపారు. సెంటర్లలో లేనివి తీసుకుంటున్నామని చెప్పినా అధికారులు కొందరు వినకుండా వసూలు చేసినట్లు తెలిసిందన్నారు. తాము ఇష్టపూర్వకంగా ఇచ్చామని రాతపూర్వకంగా బలవంతంగా రాయించుకుంటున్నారని పేర్కొన్నారు. వీటన్నిటికీ టెండర్లు లేకుండా, ఐసిసి నిర్వహించకుండా, ఒక చైర్, గ్యాస్ స్టవ్, బోర్డు, సాప ఇచ్చి జిల్లాలో అవకతవకలు చేస్తున్నారని తెలిపారు. వీటిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

మేమంతా సిద్ధం బహిరంగ సభలో మాట్లాడుతున్న వై.ఎస్.జగన్




మోసపోతే అంధకారమే

- వైసిపికి ఓటేయకపోతే సంక్షేమానికి పాతరే
- చిన్నాన్న హంతకుడికి మద్దతు ఇస్తున్నదెవరో అందరికీ తెలుసు
- మేమంతా సిద్ధం సభలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-కడప ప్రతినిధి/ప్రొద్దుటూరు/వేంపల్లె/ఎర్రగుంట్ల/దువ్వూరు

కేంద్రంలోని బిజెపి, టిడిపి, జనసేన పొత్తు పేరుతో మరోసారి పేదలను మోసగించడానికి ముందుకొచ్చాయని, మోసపోతే సంక్షేమాన్ని గంగలో కలపడం ఖాయమని వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండలంలోని ఇడుపులపాయలోని వైఎస్ఆర్ విగ్రహానికి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేసిన అనంతరం రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. వేంపల్లి, వీరపునాయునిపల్లి, యర్రగుంట్ల మండలాల మీదుగా సాయంత్రానికి ప్రొద్దుటూరు నియోజకవర్గ కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభివృద్ధికి అడ్డు పడుతున్న దుష్టచతుష్టయంపై అర్జునుడిలా గాండీవం పూరించనున్నారు. ప్రజల మద్దతు లేని చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తన వాళ్లని చంద్రబాబు తన మీద ఉసిగొల్పుతున్నారని తెలిపారు. వివేకా చిన్నాన్నను అన్యాయంగా అతిదారుణంగా చంపారన్నారు. ఆ హంతకుడెవరో ఆ దేవుడికి, ఈ జిల్లా ప్రజలకు తెలుసు. చంపిన హంతకుడు బహిరంగంగా తిరుగుతున్నాడని, ఆ హంతకుడికి మద్దతు ఎవరిస్తున్నారో అంతా చూస్తున్నారని పేర్కొన్నారు. ఆ చంపినోడు ఉండాల్సింది జైల్లో కాని నేరుగా నెత్తిన పెట్టుకుని మద్దతు ఇస్తోంది చంద్రబాబు, ఎల్లో మీడియా కాదా అని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం తపించిపోతున్న ఒకరిద్దరు నావాళ్లు భాగమయ్యారన్నారు. ఇంతటి దారుణం చేసి నన్ను దెబ్బ తీయాలనుకుంటున్నారని చెప్పారు. ఇంత కన్నా అన్యాయం ఉంటుందా అని తెలిపారు. ప్రజల మద్దతు లేని చంద్రబాబు చేస్తున్న నీచ రాజకీయం చేసినా నేను మాత్రం ప్రజల పక్షం ఉంటానన్నారు. నాపై బురద జల్లుతూ రాజకీయం చేస్తున్నారని చెప్పారు. అందరూ కలిసి జగన్‌పై యుద్ధానికి వస్తున్నారని చెప్పారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, బిజెపి, కాంగ్రెస్ నాపై యుద్ధానికి కలిసి కట్టుగా వస్తున్నారన్నారు. ఇది చాలదన్నట్లు నా ఇద్దరు చెల్లెళ్లను తీసుకొస్తున్నారన్నారు. నేను ధర్మాన్ని, న్యాయాన్ని నమ్ముకున్నానన్నారు. చంద్రబాబు బృందానికి నమ్మిన వారిని నట్టేట ముంచేందుకు 45 ఏళ్ల అనుభవం ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికలు అవగానే మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేయడంలో అనుభవం సంపాదించిందన్నారు. గోబెల్స్ ప్రచారంలోనూ, కుటుంబాలను చీల్చడంలోనూ అనుభవం గడించారని విమర్శించారు. 2014లో ఇదే కూటమి మేనిఫెస్టో ఎన్నికలు అవగానే వెబ్‌సైట్ దగ్గర నుంచి ఎక్కడా కనిపించకుండా చేసిన ఘనత వారిదని ఎద్దేవా చేశారు. 58 నెలల వ్యవధిలో రాష్ట్ర చరిత్రలో ఎవరూ చూడని, ఊహించని విధంగా పాలన సాగించి చూపామని తెలిపారు. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు ఏ గ్రామానికి, పట్టణానికి వెళ్లినా సచివాలయం, విలేజ్ క్లినిక్, ఆర్‌బికెలు కనిపిస్తాయని, ఎక్కడి సమస్యను అక్కడ పరిష్కరించడానికి పోలీస్ సోదరులను కూడా నియమించామని తెలిపారు. మున్సిపాలిటీలు మొదలుకుని స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించామని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 2.30 లక్షల ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. మేనిఫెస్టోలోని ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. మరోసారి జబ్బర్ మీ ముందుకు వస్తు దని, మేనిఫెస్టోలో ఇంటింటికీ సూపర్‌సిక్స్ పేరుతో మోసానికి సిద్ధమయ్యాయని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, రఘురామిరెడ్డి, రవీంద్రనాథరెడ్డి, సుధీర్‌రెడ్డి, డాక్టర్ సుధ, అంజాద్‌బాషా, జింకా విజయలక్ష్మీ, డిసిసిబి చైర్మన్ ఝాన్సీ, మున్సిపల్ చైర్‌పర్సన్ బి.లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు. దువ్వూరు మీదుగా నంద్యాల జిల్లాకు బయలుదేరి వెళ్లారు.



తండ్రి సమాధికి నివాళులర్పిస్తున్న వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి, చిత్రంలో విజయమ్మ

ప్రజాగళం బహిరంగ సభలో మాట్లాడుతున్న నారాచంద్రబాబునాయుడు




'సీమ' ద్రోహి జగన్

- రాష్ట్ర అభివృద్ధి కోసమే ఎన్‌డిఎతో కలయిక
- అధికారంలోకి రాగానే మదనపల్లిని జిల్లా చేస్తాం
- మదనపల్లె ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-మదనపల్లి/రాయచోటి

రాయలసీమ ద్రోహి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే మదనపల్లిని జిల్లా చేస్తామని హామీ ఇచ్చారు. బుధవారం రాత్రి స్థానిక బెంగళూరు బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంపైన వ్యతిరేకతను ఓటు రూపంలో చూపించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో అంతిమ విజయం నిజాయితీదేనన్నారు. ముస్లింల జీవితాలను ఛిద్రం చేసిన ఘనత వైసిపిదేనన్నారు. బటన్ నొక్కే ముఖ్యమంత్రి బటన్ నొక్కిన తర్వాత ఎంత బొక్కాడో చెప్పాలని తెలిపారు. రావణాసుర పాలన అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయన్నారు. కరెంట్ బిల్లులు అమాంతం పెంచి పేదల రక్తాన్ని పీల్చే జలగను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. పెరిగిన కరెంట్, ఇంటిపన్నులు, పెట్రోల్, డీజిల్, రిజిస్ట్రేషన్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు మనసులో పెట్టుకుని ఓటు వేయాలని కోరారు. నిరుద్యోగం పెరిగిపోయిందని జాబ్ క్యాలెండర్ ఇస్తానని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే తామంతా మిత్రపక్షంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. మద్యపానానికి అలవాటు పడినవారిని పగలంతా కష్టపడి రాత్రి అయితే సంపాదించిన డబ్బులు పెరిగిన మద్యం ధరలకు పెట్టి ఇంటికి ఏమీ తీసుకెళ్లలేక నరకయాతన పడుతున్నారని తెలిపారు. ఓట్ల కోసం అందరికీ మద్యం తాగిస్తారని ఆ మత్తులో ప్రజలు ఉంటే ఓట్లు వేసుకుంటారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే నాణ్యమైన మద్యం అందుబాటులో ఉంటుందన్నారు. అధికారులు ఇన్నాళ్లూ అధికార పార్టీకి సహాయపడ్డారని అయితే ఉన్న కొన్ని రోజులైనా పారదర్శకంగా పనిచేయాలని కోరారు. ప్రభుత్వంలో జీతాలు రాని పరిస్థితి ఉందని దాన్ని టిడిపి అధిగమించి అందరికీ సరైన సమయంలో జీతాలు అందజేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రం గంజాయి మత్తులో ఊగుతోందని మదనపల్లెలో కూడా గంజాయిని యువతకు అలవాటు చేశారన్నారు. తన ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో జగన్మోహన్‌రెడ్డి లాంటి పనికిమాలిన ముఖ్యమంత్రిని చూడలేదని పేర్కొన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రవేశపెట్టి హంద్రీ-నీవా మొదలు పెట్టానని గుర్తు చేశారు. మదనపల్లె ప్రజలకు తాగు, సాగునీరు అందించే దిశగా తాను ఎంతో కృషి చేస్తే ఈ ఐదేళ్ల కాలంలో ఒక్క టిఎంసి నీరు కూడా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. మైనార్టీలు అందరూ జనసేన, బిజెపి పొత్తుతో ఎవరికీ నష్టం కలగనివ్వనని హామీ ఇచ్చారు. గతంలో చేసిన అభివృద్ధికంటే ఈసారి మదనపల్లెలో షాజహాన్ బాషాను గెలిపిస్తే రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి చేసి చూపిస్తాయన్నారు. సిద్ధం అంటున్నారు ... దేనికి సిద్ధం.. ఓడిపో వడానికి వైసిపి సిద్ధమన్నారు. సొంత చెల్లిని గౌరవించలేని వాడికి ఆడపడుచులను ఎంత మాత్రం గౌరవిస్తాడో ఆలోచించాలని తెలిపారు. టిడిపి రాగానే విద్యుత్ భారం తగ్గిస్తామని, అన్నా క్యాంటీన్‌లు తెరచి పేదవాడికి అన్నం పెడతామని తెలిపారు. పాపాల పెద్దిరెడ్డి అన్నం తినడం మానేసి ఉదయం అల్పాహారం కింద ఇసుక, మధ్యాహ్న భోజనం కింద మైనింగ్ రాత్రి భోజనానిని ఇరిగేషన్ ప్రాజెక్టులు తినేస్తున్నాడన్నారు. పుంగనూరుకు తండ్రి తంబళ్లపల్లికి చిన్నాన్న , రాజంపేటకు కొడుకు ఉండటానికి మీకేమైనా అన్నమయ్య జిల్లాను రాసి ఇచ్చేశారా అని ప్రశ్నించారు. హంద్రీనీవా డబ్బులను పక్కదారి పట్టిస్తు న్నారని తానొస్తే అక్రమ కేసులు పెట్టించారన్నారు. మదనపల్లెలో భూకబ్జాలకు పాల్పడుతున్న వారిని అడ్డుకుంటామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు, మదన పల్లె, పీలేరు, పుంగనూరు, తంబళ్లపల్లె, రాయచోటి టిడిపి అభ్యర్థులు షాజహాన్ బాషా, నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, చల్లా రామచంద్రారెడ్డి, జయచంద్రరెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, నాయకులు ఎస్.మస్తాన్, పఠాన్‌ఖాదర్‌ఖాన్, నాదెండ్ల విద్యా సాగర్, నాదెండ్ల శివన్న, శ్రీరామ్ చిన్నబాబు, ఆర్‌జెడి వెంకటేష్, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్నచంద్రబాబు

అవకతవకలను సరిచేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కడప అర్బన్

ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి నిర్వహించబోయే పదవ తరగతి మూల్యాంకన విధుల కేటాయింపులో జరిగిన అవకతవకలను, తప్పులను సరిచేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు డిమాండ్ చేశారు. బుధవారం కడపలోని పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో సూపరింటెండెంట్ ఎం.బాబు నాయక్‌ను కలిసి పదవ తరగతి మూల్యాంకన విధుల కేటాయింపులో జరిగిన అవకతవకలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్‌తో వారు మాట్లాడుతూ పదవ తరగతి మూల్యాంకన విధుల కేటాయింపులను ఇష్టారాజ్యాంగా, తప్పుల తడకగా రూపొందించారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా సీనియర్ ఉపాధ్యాయులను పక్కనపెట్టి, పాఠశాల సహాయకులుగా ఉద్యోగోన్నతి పొంది కనీసం ఏడాది కూడా పూర్తి కానీ ఉపాధ్యాయులను విధులకు కేటాయించారన్నారు.పాఠశాల సహాయకులుగా ఉద్యోగోన్నతి పొంది ఆ వెంటనే రీ ఫ్యాప్రియేషన్ ద్వారా ఎస్‌జిటిగా వెళ్లిన ఉపాధ్యాయురాలికి సైతం విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు పంపారని ఆరోపించారు. కడప, చింతకొమ్మదిన్నె మండలాల పరిధిలోని శాంతి నగర్, నాగిరెడ్డిపల్లె, మూలవంక ఉన్నత పాఠశాలలు గత ఏడాదే అప్ గ్రేడ్ అయ్యాయని, అక్కడ ఇంకా పదవ తరగతి ప్రారంభం కూడా కాలేదని, ఆ పాఠశాలల ఉపాధ్యాయులను మూల్యాంకన విధులకు కేటాయించారన్నారు. చక్రాయిపేట, XI బెటాలియన్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి బోధించని ఉపాధ్యాయులకు సైతం మూల్యాంకన విధుల ఉత్తర్వులను పంపారని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల సీనియార్టీని పరిగణలోకి తీసుకోకుండా నిర్లక్ష్యంగా, ఇష్టారాజ్యంగా విధులను కేటాయించారన్నారు. 10వ తరగతి బోధించని ఉపాధ్యాయులు మూల్యాంకనం ఎలా చేపడతారని వారు ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును, శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని మూల్యాంకన విధుల కేటాయింపులో జరిగిన తప్పులను, అవకతవకలను సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి- వల్లూరు

రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే విజన్ తెలిసిన వ్యక్తి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, టిడిపి నియోజకవర్గ అభ్యర్థి చైతన్య రెడ్డి అన్నారు. గురువారం వల్లూరు మండల పరిధిలోని అంబవరంలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అయితే రాష్ట్రంలో మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునన్నారు. అలాగే ఇంట్లో ఎంతమంది చదువుకునే వాళ్ళు ఉంటే అందరికీ చదువుకునేందుకు ప్రోత్సాహం కల్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి , పుల్లారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సరస్వతీ పుత్రులు పుట్టపర్తి నారాయణాచార్యులు

ప్రజాశక్తి- కడప

సరస్వతీ పుత్రులు పుట్టపర్తి నారాయణాచార్యులు అని ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ కె. గోపీనాథ్ అన్నారు. పుట్టపర్తి నారాయణాచార్యులు చిన్న వయసులోనే భారతం, భాగవతం, సంగీతం. నేర్చుకున్నారని కొనియాడారు. పుట్టపర్తి 110వ జయంతి సందర్భంగా బుధవారం ఆర్కే రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ గోపీనాథ్ కార్యాలయంలో పుట్టపర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 భాషలు నేర్చుకున్న బహుభాషా వేత్త పుట్టపర్తి నారాయణచార్యులకు సరస్వతి పుత్రుడు అని బిరుదును ప్రదానం చేశారన్నారు. ఆయన చివరి రోజులలో కడప నగరంలో ఉన్న రామకృష్ణ ఉన్నత పాఠశాలలో ఉపా ధ్యాయులుగా సేవలందించారని గుర్తు చేశారు. కడప కళాక్షేత్రం వద్ద ఆయన విగ్రహం ఏర్పాటుకు జిల్లా అధికారులు కృషి చేయాలని కోరారు.

సాంఘిక చైతన్యానికి మూలం నాటకం

ప్రజాశక్తి- కడప అర్బన్

వాస్తవ దృక్పథానికి, సాంఘిక చైతన్యానికి మూలం నాటకమని, సమాజంలో ప్రతి సమస్యకు ప్రతిస్పందించేది, ప్రతి సంఘటనను ప్రతిబింబింపచేసేది నాటకమేనని వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో రంగస్థల కళాకారుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో నాటకం ఒక భాగమని, ఏ ప్రక్రియకు లేని గొప్పదనం నాటకానికి ఉందని, అందరిని ఆకట్టుకొనే లలిత కళల సమైఖ్య స్వరూపం నాటకమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం రాష్ట్ర సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ నాటకం పురోగమించాలంటే ప్రతి విశ్వవిద్యాలయంలో రంగస్థల కళల విభాగం ఉండాలని, ఒకప్పుడు దేదీప్యమానంగా వెలిగిన నాటకం ఇప్పుడు వెలవెలబోతుందని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగువారందరి పైన ఉందని అన్నారు. అనంతరం వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం జిల్లాలో ప్రసిద్ధులైన రంగస్థల కళాకారులు జి. రామసుబ్బయ్య, రామనపల్లె శంకర్, ఎన్. సుబ్బ రాయుడు, కె. ఓబులేసు, బాల ఓబులయ్య, ఎం. చెన్నయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రముఖ నటుడు, కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, మందల మురళి, టి. గంగయ్య, పి. నారాయణ, జె. గంగయ్య పాల్గొన్నారు.

ఫైబర్ బోర్డ్ ఉత్పత్తి ప్రారంభం

ప్రజాశక్తి - గోపవరం

బద్వేల్ డివిజన్ పరిధిలోని పిపి కుంటలో సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ నుంచి బుధవారం మొదటి సారిగా మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డు ఉత్పత్తిని ప్లాంట్ హెడ్ రామ్ గణపతి, జిఎం రమేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు వెయ్యి మంది కార్మికులు ఈ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇంత శరవేగంగా ఈ ఫ్యాక్టరీ నుంచి ముడి సరుకును మార్కెట్లోకి ఎగుమతి చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రొడక్షన్ ఇంజనీర్ శ్రీధర్, క్వాలిటీ హెడ్ నందకిషోర్, ఫ్యాక్టరీ వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



ఫైబర్ బోర్డ్ ఉత్పత్తిని ప్రారంభిస్తున్న ప్లాంట్ హెడ్, జిఎం



సవేరా సంస్థ కళాకారులను సత్కరిస్తున్న ఇంటాక్ సంస్థ ప్రతినిధులు

'సురభి' వారసత్వం కొనసాగించేందుకు కృషి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రపంచ స్థాయిలో జిల్లాకు పేరు ప్రతిష్ఠలు సాధించిపెట్టిన సురభి నాటక సంస్థ వారసత్వాన్ని జిల్లాలో కొనసాగించేందుకు ఇంటాక్ పక్షాన కృషి చేస్తామని సంస్థ జిల్లా చాప్టర్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి అన్నారు. ప్రపంచ నాటకరంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సంస్థ కార్యాలయంలో జిల్లాకు చెందిన ప్రముఖ నాటక సంస్థ సవేరా నాయకుడు ఆళ్లూరు వెంకటయ్య, ఇతర సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేటా ప్రపంచ నాటకరంగ దినోత్సవ సందర్భంగా ప్రజల నుంచి సమాజానికి తెలియాల్సిన సమస్యలు, వాటి పరిష్కారానికి నాటకరంగం ద్వారా చేయాల్సిన కృషి గురించి ఈ దినోత్సవ సందర్భంగా చర్చిస్తామని తెలిపారు. సురభి నాటకరంగం మన జిల్లాకు చెందినది కావడం, నాటకానికి మాతృ సంస్థగా నిలవడం, ప్రపంచ స్థాయిలో పేరు ప్రతిష్ఠలు సాధించడం జిల్లాకు గర్వకారణమని చెప్పారు. ఆళ్లూరి వెంకటయ్య సవేరా సంస్థ ద్వారా రచయిత పల్లేటి లక్ష్మీకులశేఖర్, జిల్లాకు చెందిన ఇతర నటీనటులు సహకారంతో ఇప్పటికీ 27 రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డులను సాధించడం అరుదైన ఘనతగా చెప్పుకోవచ్చున్నారు. అలాంటి వారి కృషిని భవిష్యత్తులో కొనసాగించేందుకు ఇటీవలే తాను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించామని తెలిపారు. రాష్ట్ర అధికారభాషా సంఘం సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజులు మాట్లాడుతూ కాలక్రమంలో నాటకరంగ వైభవం తగ్గినా, జిల్లాలో సవేరా లాంటి సంస్థల ద్వారా నేటికీ ఆ రంగం ఉనికిని కాపాడేందుకు కృషి జరుగుతోందని, అందులో ఇంటాక్ సంస్థ కూడా భాగస్వామి కావడం సంతోషదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా సవేరా సంస్థ సాధించిన బంగారు నందుల ప్రదర్శన ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.

షాలోమ్ మిషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - కడప అర్బన్/కాశినాయన

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం గొప్పవిషయమని చర్చి పాస్టర్ పి. జోయెల్ భరత్ కుమార్ అన్నారు బుధవారం రాజారెడ్డి వీధిలో ఉన్న షాలోమ్ మిషన్ బుక్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవలు చేయడం అభినందనీయ మన్నారు. కార్యక్ర మంలో పాస్టర్లు ఎం. అబ్రహాం,శేషం ప్రసాద్, డేనియల్ డేవిడ్ థియోలఫీస్, నెల్సన్ విజయ కుమార్, జర్నలిస్టు ప్రసన్న కుమార్, మేరీ రాణి, షాలోమ్ పాల్గొన్నారు. **వెలుగు ఆధ్వర్యంలో..** మండల కేంద్రమైన నర్సాపురంలోని వెలుగు మండల సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు మండల సమాఖ్య అధ్యక్షులు కె. బిబి చేతుల మీదుగా ఎపిఎం వీరాంజనేయులు ఆధ్వర్యంలో ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎపిఎం మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా కావడంతో వేడి ఎక్కువగా ఉండడంతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేటువంటి ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తునామన్నారు. ప్రతి సంవత్సరమూ మండల సమాఖ్య ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తు న్నామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేటువంటి తమ దాహార్థిని తీర్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో స్త్రీ నిధి మేనేజర్ సుబ్రమణ్యం, వెలుగు సిసి అనంతయ్య, సిద్దయ్య, ప్రతాప్, విజయకుమారి, అకౌంటెంట్, రాజశేఖర్ యానిమేటర్లు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థికి 'బాసట' సాయం

కడప అర్బన్ : కడపకు చెందిన లోకేష్ రేణిగుంట శ్రీ బాలాజీ మెడికల్ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో అతని తల్లి బాసట సంస్థ కీలక సభ్యుడైన కార్తీక్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లింది. ఆయన స్పందించి రూ.15 వేలు అందజేశారు. . యువ డాక్టర్ రితేష్ రూ. 5 వేలు అందజేశారు. సందర్భంగా బాసట అధ్యక్షులు ఎం. బాలాజీ రావు మాట్లాడుతూ చదువు కునే పిల్లలకు తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి-కమలాపురం

నగర పంచాయతీ పరిధిలోని స్వామి వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో బ్యాక్వర్డ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ, మదర్‌థెరిసా సేవా సమితి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభిలాష్ నేత్ర వైద్యశాల వైద్యులచే బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ ఎస్. గురు అభిలాష్ మాట్లాడుతూ ఈ నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కంటికి సంబంధించిన వ్యాధులు రాకుండా ఉండటానికి మంచి పోషక పదార్థాలు కలిగిన ఆకుకూరలు, పండ్లు, చేపలు తీసుకోవాలన్నారు. నేత్ర వైద్యశిబిరంలో 200 మందికి కంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. ఆపరేషన్ అవసరమున్న వారికి ఉచితంగా చేయిస్తామన్నారు. కార్యక్రమంలో స్వామి వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి, బ్యాక్వర్డ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ యాగప్ప, మదర్ థెరీసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటురు విజయ్ కుమార్, మేరీ, శ్రీనివాసులు, శ్రీకాంత్, నాగజ్యోతి పాల్గొన్నారు.

డెంగ్యూ, మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా మలేరియా అధికారి మనోరమ

ప్రజాశక్తి-చెన్నూరు

గ్రామాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాప్తి చెందాయని ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని జిల్లా మలేరియా అధికారి మనోరమ అన్నారు, బుధవారం చెన్నూరు కొత్త గాంధీ నగర్ లో ఇంటింటికి వెళ్లి జ్వర పీడితులకు రక్త పరీక్షలు నిర్వహించి వాటిని ల్యాబ్‌కు పంపారు. ప్రతి ఇంటికీ వెళ్లి లార్వా సర్వే చేశారు. సందర్భంగా, ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు విష జ్వరాలపై అవగాహన కలిగి ఉండాలని, వ్యక్తిగతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలని తెలిపారు. ముఖ్యంగా తమ పరిసరాలలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించాలని, పరిసరాల ప్రాం తాలలో గుంతలలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, పాతబడ్డ కూలర్లు, వాహనాల టైర్లు ఇంటి వెలుపల ఉండరాదని సూచించారు. ఏదైనా నలతగా ఉన్నప్పుడు, జ్వరం వచ్చిన సూచనలు కనపడినప్పుడు వెంటనే ప్రభుత్వాస్పత్రికి వెళ్లి రక్త నమూనా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉప మలేరియా అధికారి వెంకటరెడ్డి, డాక్టర్ చెన్నారెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, పంచా యతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, గ్రామస్తులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి అధ్యక్ష పదవి బిసిలకు ఇవ్వాలి : కాంగ్రెస్

కడప : వైసిపి శాశ్వత అధ్యక్షునిగా కొన సాగుతున్న వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తక్షణమే పార్టీ అధ్యక్ష పదవిని బిసిలకు ఇవ్వాలని బుధ వారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుండ్ల కుంట శ్రీరాములు పేర్కొ న్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు కలిపి 48 బిసిలకు కేటాయించాలని కేటాయించామని చెప్పుకు ంటున్నా రని, ప్రస్తుత ఎన్నికల్లో 11 స్థానాలు పెంచి 59 మందికి ఎంపీ ఎమ్మెల్యే సీట్లను సీఎం జగన్ కేటాయించామని బిసి సామాజిక వర్గానికి పెద్దపీట వేశారని గొప్పలు చెప్పుకు ంటున్నారన్నారు. అలాంటప్పుడు పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవిని బిసిలకు ఎందుకు కేటాయించకూడదని ప్రశ్నించారు. పిసిసి అధ్యక్షులు వై.ఎస్. షర్మిల కడప జిల్లా పర్యటన మార్చి 28 కాకుండా ఏప్రిల్ ఒకటికి అనివార్య కారణాలవల్ల వాయిదా పడిందని పేర్కొన్నారు. సమావేశంలో కడప నగర కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు విష్ణు ప్రీతం రెడ్డి, పిసిసి డెలిగేట్ పొట్టిపాటి చంద్ర శేఖర్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, పిసిసి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోపూరు వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

రంజాన్ వేళలు



ఇఫ్తార్	షహరీ
గురువారం (సా)	శుక్రవారం (ఉ)
6.30	4.58

ఇలాంటి రాజకీయ నాయకులతోనే అసహ్యమేసేది

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరులో ఉన్న రాజకీయ నాయకుల వ్యవహారం చూసే సామాన్యులకు రాజకీయం అన్నా, రాజకీయ నాయకులు అన్నా అసహ్యం వేస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక వైసిపి నాయకుడు పోరెడ్డి నరసింహారెడ్డి ఇంట్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టిడిపి నాయకులు వరదరాజులరెడ్డి, ముక్తియార్, ఇ.వి.సుధాకర్‌రెడ్డి, సురేష్‌నాయుడు నీతిబాహ్యమైన చర్యలు చూసి ప్రొద్దుటూరు ప్రజలు ఛీదరించుకుంటున్నారని విమర్శించారు. వరదకు అతని కుమారుడు కొండారెడ్డికి టిడిపి నాయకుడు సుధాకర్‌రెడ్డికి మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీల వల్ల గతంలో సుధాకర్‌రెడ్డిని కుర్చీకి కట్టేసి గుండుసూదులతో శరీరంపై గుచ్చి అసభ్యపదజాలంతో దూషించిన గతాన్ని గుర్తు చేశారు. కౌన్సిలర్ల బలం ఉన్నప్పటికీ కేవలం ముక్తియార్ మున్సిపల్ చైర్మన్ కాకూడదనే ఏకైక లక్ష్యంతో రెండు వేల మందితో మున్సిపల్ కార్యాలయంపైకి దాడిగా వరద వచ్చి అప్పటి జమ్మలమడుగు ఆర్‌డిఒ వినాయకం, అప్పటి మంత్రి ఆది నారాయణరెడ్డి ద్వారా అప్రజాస్వామికంగా ఆసం రఘురామిరెడ్డిని మున్సిపల్ చైర్మన్‌గా చేశారని తెలిపారు. బిజెపి నాయకుడు పొట్లదుర్తికి చెందిన రమేష్ నాయుడుపై వరద కారాలు మిరియాలు నూరుతూ పొట్లదుర్తికి ప్రొద్దుటూరుకు మధ్య ఉన్న ఏరు దాటి రానివ్వనని భీష్మించిన వైనాన్ని ఎమ్మెల్యే వివరించారు. గతంలో ఇన్ని అకృత్యాలకు పాల్పడిన వరదరాజులరెడ్డిని కేవలం పదవీకాంక్షలతో విజయీభవ అంటూ ఆశీర్వదించడంతో ప్రొద్దుటూరు ప్రజలు అసహ్యం చుకుంటున్నారన్నారు. ఇలాంటి నీతిబాహ్యమైన చర్యలను ఎప్పుడూ చూడలేదన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - ఖాజీపేట

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తామని ఆ పార్టీ జిల్లా ఎస్సి విభాగం చైర్మన్ గున్నంపాటి వెంకటరమణ పేర్కొన్నారు. కడప నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శ్రీరాములును బుధవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం గురించి ఇరువురు చర్చించారు. కాంగ్రెస్ పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి బలోపేతం అయ్యేలా చూస్తామన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి విజయం కోసం దోహదపడతామన్నారు. కార్యక్రమం లో ఎస్సి విభాగం ఉప చైర్మన్ మహేష్ పాల్గొన్నారు.

బస్సుయాత్రకు భారీగా తరలిన వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం చేపట్టిన బస్సు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైసిపి శ్రేణులు ప్రొద్దుటూరుకు భారీగా తరలి వెళ్లారు. పులివెందుల వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, డైరెక్టర్లు, అభిమానులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. కార్యకర్తలను తరలించేందుకు ఆర్‌టిసి బస్సులను ఏర్పాటు చేశారు.

లింగాల : బుధవారం ప్రొద్దుటూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించే సిద్ధం సభకు మండలంలోని అన్ని గ్రామాల వైసిపి నాయకులు తరలివెళ్లారు. మండలంలోని 26 గ్రామాల్లో వైసిపి నాయకులు దాదాపు 3000 మంది తరలివెళ్లారు. మండల కేంద్రంలో లింగాలలో కడప పార్లమెంట్ సెక్రటరి సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 300 మంది వరకు సిద్ధం సభకు వెళ్లారు.

పులివెందుల రూరల్ : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రొద్దుటూరులో మనమంతా సిద్ధం సభకు వైసిపి నాయకులు బుధవారం బయలుదేరి వెళ్లారు. పులివెందుల వైసిపి జెసిఎస్ ఇన్‌ఛార్జి పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నాలుగవ వార్డు ప్రజలు వెళ్లారు. సభకు వెళ్లే వాహనాలను పురపాలక ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. పులివెందుల నూర్‌బాషా దూదేకుల సంఘం తాలూకా అధ్యక్షుడు ఫకృద్దీన్ ఆధ్వర్యంలో సిద్ధం సభకు సంఘ నాయకులు వెళ్లారు. కార్యక్రమంలో నూర్‌బాషా సంఘ చైర్మన్ రసూల్, ట్రెజరీ గంగులు, చింతకుంట బాదుల్లా, ప్రధాన కార్యదర్శి చింతకుంట బాబు, అస్సాన్, మస్తాన్, 4వ వార్డు ప్రజలు, ఫైర్ రామకృష్ణ, కిరణ్, హరి, రాజశేఖర్, ప్రతాప్, విష్ణు, విశ్వ, భరత్, ప్రకాష్, నవీన్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చక్రాయపేట : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్రకు మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నాయకులు, ప్రజలు తరలివెళ్లారు.

లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కోడిదల హుసేనమ్మ మొదటి వర్థంతి సందర్భంగా ఇప్పట్ల గ్రామం వద్ద ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో బుధవారం ఆమె కుమారుడు రిటైర్డ్ తహశీల్దార్ కుళ్లాయప్ప, కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ మాతృమూర్తి హుస్సేనమ్మ జ్ఞాపకార్థం ఈ ఏడాది నుంచి ప్రతి ఏటా ఏదోక స్వచ్ఛంద కార్యక్రమాన్ని, తన కార్యక్రమాలు చేయబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మా బున్ని. రాజా, జాస్మిన్, విహాన్, వెంకటరామిరెడ్డి, బాబు, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

హస్తకళను ప్రోత్సహించేందుకు బొమ్మల ప్రదర్శన

ప్రజాశక్తి - వేంపల్లె (వీరపునాయునిపల్లె)

హస్త కళలను ప్రోత్సాహించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రాష్ట్ర ఫిజికల్ సైన్స్ రిసోర్స్ పర్సన్ కృష్ణకిషోర్ పేర్కొన్నారు. వీరపునాయునిపల్లె మండలంలోని పాయసంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హస్తకళలను ప్రోత్సహిస్తూ విద్యార్థులు తయారు చేసిన మట్టి బొమ్మలు, కాగితపు బొమ్మల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు, రాష్ట్ర ఫిజికల్ సైన్స్ రిసోర్స్ పర్సన్ కృష్ణకిషోర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులు తయారు చేసిన హస్త కళల బొమ్మలను ఉపాధ్యాయులతో పరిశీలించారు. విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు హస్తకళల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. హస్తకళల కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధి చెందిన కొండపల్లి చెక్క బొమ్మలు, లేపాక్షి కళల గూర్చి ఆయన విద్యార్థులకు వివరించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు, హిందీ ఉపాధ్యాయుడు దరియా సుజన్ కుమార్ మాట్లాడుతూ హస్త కళను ప్రోత్సాహించేందుకు విద్యార్థులతో బొమ్మల ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. కొండపల్లికి యాత్ర అనే పాఠం ద్వారా విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్‌లోని హస్తకళ కళాకారులను గురించి అవగాహన కలిగించామన్నారు. కడప జిల్లాలో హస్తకళలకు సంబంధించి వనిపెంట గ్రామంలో కాంస్య, ఇత్తడి సామాన్లు తయారు చేసుకుని కళాకారుల కుటుంబాలు జీవనోపాధిని పొందుతున్నాయన్నారు. జిల్లా హస్తకళ కళాకారులుగా గుర్తింపు పొందారని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాతమ్మ, ఆదినారాయణ, జయ రాణెమ్మ, రాజశేఖర్, మాధవి, నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులు రూపొందించిన హస్త కళ బొమ్మల ప్రదర్శనను పరిశీలిస్తున్న కృష్ణకిషోర్

మెకానికల్ ఇంజినీరింగ్ బ్రాంచ్‌కు ఎన్‌బిఎ గుర్తింపు



వర్క్ షాపును తనిఖీ చేస్తున్న ఎన్‌బిఎ బృందం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌కు ఎన్‌బిఎ (నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్) గుర్తింపు లభించిందని ప్రిన్సిపల్ జగదీశ్వరుడు తెలిపారు. తద్వారా 202425 విద్యా సంవత్సరం నుండి మూడేళ్లు కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్ మౌలిక సదుపాయాల కోసం కేంద్ర ప్రభుత్వా నిధులు, రాయితీలు లభిస్తాయన్నారు. ఎన్‌బిఎ బృందం చైర్మన్ డాక్టర్ రాజీవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్‌ను బుధవారం సందర్శించి తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా సిబ్బంది, సౌకర్యాలు, హాస్టల్ సౌకర్యాలు, వర్క్‌షాప్, ల్యాబ్స్, ప్లే గ్రౌండ్, హాస్టల్ వసతి తదితర 10 విభాగాలకు సంబంధించి తనిఖీ చేశారు. ఎన్‌బిఎ ప్రమాణాలకు అనుగుణంగా ఉండడంతో మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌కు ఆ గుర్తింపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జగదీశ్వరుడు మాట్లాడుతూ తమ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌కు ఎన్‌బిఎ గుర్తింపు రావడం ఆనందంగా ఉందన్నారు. ఇందుకు ముఖ్యపాత్ర వహించిన మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి జె.అశోక్‌బాబు, వర్క్‌షాప్ సూపరింటెండెంట్ ఎం.జె.పి వరప్రకాష్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి కాశిరెడ్డి శ్రావణ్, లెక్చరర్లు సురేష్‌బాబు, రాజేష్, హరీష్, మురళి, సునీత, సువర్ణ తదితరులను అభినందించారు. రూ.70 లక్షలు వెచ్చించి కళాశాలకు మరమ్మతులు చేయించిన పూర్వ విద్యార్థుల అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఏడాది సిఎస్ఇ, ఇసిఇ బ్రాంచ్‌లకు ఎన్‌బిఎ గుర్తింపు కోసం తనిఖీలు ఉంటాయని తెలిపారు. ఈ మూల్యాంకనాలకు సంబంధిత సిబ్బంది సిద్ధంగా ఉండాలని డాక్టర్ జగదీశ్వరుడు కోరారు. ప్రొద్దుటూరు మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌కి ఎన్‌బిఎగుర్తింపు వచ్చిన సందర్భంగా సిఎస్ఇ, ఇసిఇ, ట్రిపుల్ ఇ విభాగం సిబ్బంది ఆనందం వ్యక్తం చేసి మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్ విభాగ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

ఆత్మహత్యలపై న్యాయ విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఒంటిమిట్ట మండలం మాధవరం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు భూ సమస్య కారణంగా ముగ్గురు ఆత్మహత్యలు చేసుకున్న వారిపై సమగ్ర న్యాయ విచారణ కలెక్టర్ ఆధ్వర్యంలో జరగాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరణాల శివనారాయణ కోరారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో బుధవారం ఎఒకు వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ మాధవరం గ్రామ చేనేత కుటుంబానికి చెందిన సుబ్బారావు, భార్య పద్మావతి, కూతురు వినయ ఆత్మహత్యకు కారకులైన రెవెన్యూ అధికారులు, అధికార పార్టీ నేతలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయ విచారణ జరపాలని, మృతుడి కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం, భూమి ఇవ్వాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి ఒకొక్కరికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియ ఇవ్వాలన్నారు. సిఎం సొంత జిల్లాలో అధికార పార్టీ నాయకులు బరితెగించి భూ కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు జిల్లా ఉన్నతాధికారులు అండగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు పల్లా లక్ష్మీనారాయణ, గంగాధర్, సూర్యనారాయణ, శంకర్ పాల్గొన్నారు.



ఎఒకు వినతిపత్రం అందజేస్తున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు

చాపాడు : 10వ తరగతి పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయని ఎంఇఒ రవిశంకర్ తెలిపారు. చాపాడు, లక్ష్మీపేట కేంద్రాల్లో నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులు జరగకుండా మాస్ కాపీయింగ్, అల్లర్లు జరగకుండా సహకరించిన పోలీసులకు, సిబ్బందికి ఎంఇఒ కృతజ్ఞతలు తెలిపారు.

చోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు

18.5 తులాల బంగారం స్వాధీనం

ప్రజాశక్తి - ముద్దనూరు

గత నెల 15న స్థానిక నాలుగు రోడ్ల సమీపంలో ఉన్న పాలగిరి విశ్వనాథ ఆచారి ఇంట్లో జరిగిన చోరీ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు సిఐ దస్తగిరి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులు సత్యసాయి జిల్లా ధర్మవరం మండలానికి చెందిన సమ్మె రామాంజనేయులు, కదిరి పట్టణానికి చెందిన యనమల ఆంజనేయులు దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. వీరి వద్ద నుండి 18.5 తులాల బంగారం స్వాధీనం చేసుకునానమన్నారు. నిందితులను కోర్టులో హాజరు పరిచామన్నారు.

టిడిపిలో 20 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని ముత్తుకూరు గ్రామంలో వైసిపికి చెందిన 20 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ముత్తుకూరు గ్రామానికి చెందిన కొప్పుల ఈశ్వర్ రెడ్డి, సాయిరామిరెడ్డి, దివాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, మాధవరెడ్డి, మల్లికార్జునరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, జడ బ్రహ్మానందరెడ్డి, రామిరెడ్డి, సాంబశివారెడ్డి, సిరిగిరెడ్డి సాయి తులసిరెడ్డి, గంగాధర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, పాపిరెడ్డి శివారెడ్డి, తుపాకుల చిన్నరెడ్డికి చెందిన కుటుంబాలు చేరాయి. వీరికి టిడిపి పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ జగన్ పాలన నచ్చక టిడిపిలోకి వైసిపి నేతలు రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామమునిరెడ్డి, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డి, ముత్తుకూరు టిడిపి నాయకులు, వేంపల్లె నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉచిత పాలిసెట్ కోచింగ్

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని నిడువెలగల సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత పాలిసెట్ కోచింగ్ ఇస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ తాతాజీ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణా తరగతులు గురువారం నుంచి ప్రారంభమవుతాయని.. శిక్షణకు హాజరై విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్ అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పాలిసెట్‌లో మంచిర్యాంకు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

దుమ్ము, ధూళితో ప్రజలకు నరకం

- పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలో ఉన్న దుమ్ము, ధూళితో ప్రజలు నరకం చూస్తున్నారని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వేంపల్లె నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న రోడ్డు పరిస్థితిని కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ రోడ్ల విస్తరణ పేరుతో ఏడాది కిందట వేంపల్లెను వైసిపి ప్రభుత్వం శిథిల వేంపల్లెగా మార్చిందన్నారు. వైసిపి సిద్ధం బస్సు యాత్ర సందర్భంగా బస్సు యాత్ర సాగే రహదారిలో రోడ్లపై దుమ్ము లేయకుండా ట్రాక్టర్లతో నీళ్లు చల్లించారన్నారు. వేంపల్లెలో డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. ఎక్కడ చూసినా మురికి కుంటలే దర్శనమిస్తున్నాయన్నారు. దోమలు విపరీతంగా పెరిగాయన్నారు. వేంపల్లె-రాయచోటి రోడ్డు తవ్వడం తప్ప, కొత్త రోడ్డు మాత్రం వేయలేదని విమర్శించారు. పులివెందుల నియోజకవర్గం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని తెలిపారు. సిఎం నియోజకవర్గంలో జగనన్న ఇళు కాలనీల పేరుతో 7079 ఇళ్లు జగన్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇప్పటికి కేవలం 310 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. అందులో కూడా ఒక్కరూ చేరలేదని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేసి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్, రామకృష్ణ, బాలం సుబ్బరాయుడు, రాజా, వినయ్ పాల్గొన్నారు.

తాగునీటిని తెచ్చుకుంటూ మహిళ మృతి

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు మున్సిపాలిటీ 12వ వార్డుకు చెందిన షేక్ భాను (37) గురువారం గుండె పోటుతో మృతి చెందింది. మూడు రోజుల నుండి తాగు నీటి ట్యాంకర్ రాకపోవడంతో పక్క వీధి నీటి ట్యాంకర్ నుండి అతి కష్టం మీద బిందెతో నీళ్లు తెచ్చుకుంటూ షేక్ భాను కుప్పకూలింది. తాగునీటి కోసం ఎక్కువ వత్తిడికి గురి కావడంతో గుండెపోటుకు గురైందని స్థానికులు పేర్కొన్నారు. మృతురాలికి ముగ్గురు పిల్లలు. ప్రభుత్వం మృతురాలి పిల్లలను కుటుంబాన్ని ఆదుకోవాలని బంధువులు కోరుతున్నారు.



మృతురాలు షేక్ భాను

ఉద్యోగాలకు ఆర్‌టిడి కళాశాల విద్యార్థినులు ఎంపిక

- విద్యార్థినులను అభినందించిన కళాశాల యాజమాన్యం, సిబ్బంది

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల మూడవ సంవత్సరం బిఎస్సి ఎంఎస్సిఎస్ కంప్యూటర్ సైన్స్ చదువుతున్న విద్యార్థినులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్‌రెడ్డి, కరస్పాండెంట్ ఎల్.తరుణ్‌శేఖర్ తెలిపారు. మార్చి 6న జరిగిన కేజే సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన ఆన్‌లైన్ అసెస్మెంట్ టెక్నికల్ రౌండ్, హెచ్‌ఆర్‌లో విశేష ప్రతిభ కనబరిచి సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని, వీరికి వార్షిక వేతనం క్రింద రూ.5 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, కరస్పాండెంట్, డైరెక్టర్ సుబ్బరాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎస్ వెంకటేశ్వర్‌రెడ్డి, కో-ఆర్డినేటర్ రవి తరుణ్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

PUBLIC NOTICE

It is hereby inform to the general public that M. Vishnu Vardhan Reddy minor Rep by his mother J. Puspa Latha Reddy has filed G.O.P No. 9/2024 before Hon'ble IV Additional District Judge court kadapa to sell the below schedule property of minor share by appointing of his mother J. Puspa Latha Reddy as a guardian. The said G.O.P.No 9/2024 posted on 01.04.2024 at 10.30 A.M for objections/ claims from third parties.

SCHEDULE

ITEM NO 1 :-
Kadapa district.Kadapa rural sub-district,Kadapa muncipal corporation, Ramarajupalli village fields Circar punji D.no.l08/4 an extent of Ac 0.05 cents 740 sq links or 277.77 sq yards out of Ac 0.53 cents in plot no 52 of open site bounded by:-
East : plot no 31 site West : 24 ft wide road North: Plot no 53 site South : 36 ft wide road
in this:- East :west : on both sides : 50 ft or 15.25 Mtrs north : south : on both sides : 50 ft or 15.25 Mtrs

ITEM NO 2 :-
Kadapa district ,Kadapa rural sub-district, Kadapa muncipal corooration, Ramarajupalli village fields Circar punji D.no.108/4 an extent of Ac 0.05 cents 740 sq links or 277.77 sq yards out of Ac 0.53 cents in plot no 31 of open site bounded by :-
East : 24 ft wide road West : plot no 52 site North : plot no 30 site South : 36 ft wide road
in this :-East :west : on both sides : 50 ft or 15.25 Mtrs north: south : on both sides : 50 ft or 15.25 Mtrs.

G.VENKATESWARA REDDY
Advocate, Kadapa.

IN THE COURT OF THE HON'BLE III RD ADDL. JUNIOR CIVIL JUDGE : KADAPA
O.S.No. 1137 / 2022

Canara Bank, Kadapa Rep. by its Manager, Branch, Senior Manager ITI circle branch, Kadapa city, YSR Kadapa District. **...Plaintiff**

Vs

1. Koneti Murali Krishna, S/o.K. Ramaiah, resident of D.No.36/154, Upstairs, RamNagar, Chinna chowk, Kadapa city,YSR District.
2. Shaik Dawood Basha, S/o. S. Sameer Basha, resident of D.No.2237-B, Maruthi Nagar, Kadapa city.
3. Tala Proddatur Bhaskaraiah, S/o T.Rama Subbaiah, resident of D.No. 6/135-1, upstairs, Bharathi Bar Street, Sankarapuram, Kadapa city, YSR District.

...Defendants

NOTICE

The above referred the plaintiff Bank has filed suit for recovery in O.S No. 1137/ 2022, on file of Hon'ble IIIrd Addl. Junior Civil judge Kadapa against you and same is posted for your appearance on 08.04.2024, at 10:30 A.M, if you're not appear before the Hon'ble Court, the Hon'ble court will take appropriate steps against you.

//By order of the Hon'ble Court//

G.VENKATESWARA REDDY
Advocate,
Kadapa.

IN THE COURT OF HON'BLE I ADDL. DISTRICT JUDGE, KADAPA
G.O.P.No. 11/2024

1. Bonasi Lakshmi Prasanna, Minor aged about 9 years,
2. Bonasi Uday Krish, minor aged about 7 years,

Both are minors being rep by her natural guradian mother namely Bonasi Nagalakshmi. **...Petitioners**

Vs

NILL. **...Respondents**

GENERAL NOTICE

పై దావాలోని Petitioners minors అయినందున Petitioners mother అయిన B.Nagalakshmiని Petitioners తరపున గార్డియన్‌గా appointment చేయమని కోరుచు, మరియు minor Petitioners పేరు మీద ఉన్న Petition Schedule దాఖల ఆస్తిలో 1/8 వ భాగము అమ్ముటకు permission కోరుచు పై G.O.P. దాఖలు చేసి ఉన్నారు. పై G.O.P.లో ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యడల పై కోర్టులో 11/4/2024న ఉదయం 10.30 గం॥లకు స్వయముగా కాని లేదా వకీలు ద్వారా కాని హాజరై ఆక్షేపణలు ఉన్న యడల తెలుపుకొనవలెను. లేనియడల మీ పరోక్షమున తీర్మానించబడును.

SCHEDULE

Kadapa District, Kadapa Rural Sub-District, within the limits of Municipal Corporation, Kadapa, H/o Utukur, Professors colony bearing D.No.4/255 of Mangalore tiled house and presently got dilaplated and remained vacant site in the village fields of Utukur and presently constructed a new RCC slab Midde house bearing new D.No.99/255-1, vacant site in
Circar Punji old D.No.323 presently got sub-divided into
Circar Punji D.No.323/9
Circar Punji D.No.323/10
Circar Punji D.No.379 presently got sub-divided into
Circar Punji D.No.379/9
Out of the above three Sy.Nos. land in an extent of Ac.0.06 cents & 673 Sq.links, after measuring the net extent of Ac.0.02 cents & 931 Sq.links out of Ac.0.05 cents & 862 Sq.links or 0.012 Hectors bounded by East: Road, West: House of Syed Darvesu Khadar, North: Land of A.Anand, South: House of K.Yellappa bearing D.No.4/254, Corporation D.No. 99/254.
Measuring
East-West on both sides: 76 feet or 23.18 meters, North-South: on both sides: 16 feet & 8 inch or 4.57 meters with in these measurements RCC house measuring East-West :75 feet or 22.87 meters, North-South: 15 feet or 4.57 meters
Along with, ceilings, doors, windows, electrical fittings, etc. along with rights in four walls, and easement rights for ingress and egress to the above said house on the eastern side and other along with all other easementary rights.

//By Order of the Court//

M.SAI NIRANJAN BABU
M. SAI VAMSI KRISHNA
Advocates for Petitioners,
KADAPA. Cell: 9689878029.